# మర్లవడ్డ కొడంగల్

## లగచర్లలో కలెక్టర్ అండ్ టీమ్ ఎంట్రీ




ప్రజాభిప్రాయ సేకరణ కోసం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి వస్తున్న కలెక్టర్, అధికారులు

## మా ప్రాణాలైనా ఇస్తాం.. ఫార్మాకు మాత్రం భూములివ్వం




ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమంటూ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎదుటే నినాదాలు చేస్తున్న లగచర్ల ఫార్మా బాధితులు, రైతులు, గ్రామస్థులు




**లగచర్ల లడాయి..** | ప్రాణాలు తీసే ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయొద్దని, అందుకు తమ భూములు ఇవ్వబోమని ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తున్న బాధితులు, రైతులు




**ఓపిక నశించి..** | తమ జీవనాధారమైన భూములను ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు చెప్తున్నా.. మరోవైపు భూములివ్వాలంటూ అధికారులు సర్దిచెప్తుండటంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న బాధితులు




**గో బ్యాక్ ఆఫీసర్స్..** | తమ పిల్లల భవిష్యత్తును నాశనం చేసే ఫార్మా కంపెనీ ఏర్పాటును రద్దు చేసే వరకు గ్రామంలోకి రావొద్దంటూ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై తిరగబడుతున్న భూ బాధితులు, రైతులు, గ్రామస్థులు













**తిరుగుబావుటా..** | ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్లకు వచ్చిన కలెక్టర్, అధికారుల కాన్వాయ్‌పై దాడి చేస్తున్న బాధితులు... ఆందోళనకారుల దాడి నుంచి తప్పించుకొని వెళ్లిపోతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.. నిరసనకారులు రాళ్లు విసరడంతో ధ్వంసమైన కార్ల అద్దాలు.. లగచర్ల నుంచి వెళ్లిపోతున్న అధికారులు







**కదం తొక్కిన లగచర్ల** | లగచర్లలో అభిప్రాయ సేకరణకు వచ్చిన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిపై దాడికి పాల్పడుతున్న ఫార్మా భూ బాధితులు, రైతులు, గ్రామస్థులు.. పోలీసు అధికారి, కడా ప్రత్యేకాధికారిని ఉరికిస్తూ కర్రలు, రాళ్లతో దాడికి తెగబడుతున్న ఆందోళనకారులు

## చిరిగిన ఆఫీసర్ అంగీ..




ఆందోళనకారుల దాడిలో చిరిగిపోయిన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అంగీ

## పొలాల్లోకి పరిగెత్తి..




ఆందోళనకారుల నుంచి తప్పించుకొని పొలాల్లో తలదాచుకున్న వెంకట్‌రెడ్డి

## పోలీసుల భద్రత..




పొలాల్లో ఉన్న కడా అధికారి వెంకట్‌రెడ్డిని బందోబస్తు మధ్య తరలిస్తున్న పోలీసులు